క్లుప్తంగా

ఆత్మజ్ఞానం, యోగాపై ఉచిత శిక్షణ

ఎదులాపురం: ఆత్మజ్ఞానం, యోగా, ధ్యానంపై ఉదయం, సాయంత్రం శిక్షణ ఇస్తున్నట్లు చైతన్య గీత పాఠశాల నిర్వాహకులు లలిత జనార్దన్ కపులాయి ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వ కల్యాణం, దైవీ ధర్మం రక్షణ కోసం సనాతన విశ్వవిద్యాలయం ఢిల్లీ ఏర్పడింద న్నారు. విశ్వ విద్యాలయానికి శాఖ బ్రాంచ్‌గా పాఠశాల పని చేస్తుందన్నారు. ప్రతీరోజు ఉదయం 8 గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు ఆత్మ జ్ఞానం, యోగా, ధ్యానం పరిచయం, సందేశం ఇవ్వడం జరుగుతుందని, ప్రతిఒక్కరు హాజరు కావాలని కోరారు.

కరాటే మాస్టర్‌కు జాతీయ అవార్డు

ఉట్నూర్‌రూరల్: తెలుగు వెలుగు సాహితి వేదిక, శ్రీవిరాట్ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో మండల కేంద్రానికి చెందిన బండారి రమేశ్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఉగాది సందర్భంగా తెలుగు వెలుగు ఉగాది సాహితి సాంస్కృతిక ఉత్సవాలు పురస్కరించుకొని ఉగాది మహానంది జాతీయ పురస్కారాలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఉట్నూర్ డివిజన్ కేంద్రంలో 25 సంవత్సరాల నుంచి ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థిని విద్యార్థులకు, మహిళలకు ప్రత్యేకమైన కరాటే శిక్షణ, గ్రేడింగ్ టెస్టులు నిర్వహించడం, రక్తదానం, వివిధ అంశాల్లో ప్రధాన పాత్ర పోషించిన రమేశ్ పురస్కారం అందుకోవడం పట్ల మండలవాసులు అభినందించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన

ఇచ్చోడ: మండలంలోని నవేగావ్‌లో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో హనుమాన్ విగ్రహానికి వేద పండితులచే ప్రాణప్రతిష్ఠ గావించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. విరాళాలు సేకరించి ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ఠాపన చేయడంతో గ్రామస్తులను అభినందించారు. ఆయన వెంట బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు గాడ్గే సుభాష్, పాండురంగ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పనికి హాజరు కావాలి

సిరికొండ: ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ వంద రోజులు పని కల్పించాలని ఉపాధిహామీ ఏపీవో భీంరావ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపాధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు. పనికి హాజరైన ప్రతిఒక్కరికీ మస్టరులో హాజరు వేయాలన్నారు. కార్యక్రమంలో టీఏ స్వరూప, ఎఫ్ఏ ఈశ్వర్ పాల్గొన్నారు.

చిన్నారులకు చికిత్స అందించాలి

నార్నూర్: పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించాలని సీడీపీవో శారద అన్నారు. సోమవారం కొత్తపల్లి(హెచ్) పరిధిలోని మురారిగూడ గ్రామాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించాలన్నారు. ఆమె వెంట అనుసూయ, పంచశీల, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

ఎదులాపురం: మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని మహాలక్ష్మివాడ, తాటిగూడ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులను సోమవారం కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులు సారిక, ఉష, కమల, హసీనా, విమల, అనసూయ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

తాంసి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని భీంపూర్ ఎస్సై ప్రదీప్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నిపాని ప్రాథమికోన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మహిళల భద్రతపై అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాలు అతిగా వాడడం వలన విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు రాజేందర్, బాపురావు, గంగయ్య ఉన్నారు.

సీఎంను కలిసిన ఆడే గజేందర్

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రస్తుత బోథ్ నియోజకవర్గ పరిస్థితులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

గాలొస్తే కరెంట్ కట్

- భీంపూర్ మండల వ్యాప్తంగా నిలిచిపోతున్న విద్యుత్
- అంధకారంలో గ్రామాలు
- పునరుద్ధరణకు గంటల కొద్దీ సమయం



అంతర్గాం వద్ద విద్యుత్ తీగలపై పడిన చెట్టు



నిపానిలోని విద్యుత్‌సబ్‌స్టేషన్

తాంసి: చినుకు పడినా.. గాలి వీచినా.. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో అంధకారం నెలకొంటుంది. విద్యుత్ మరమ్మతులకు గంటల కొద్దీ సమయం పడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. భీంపూర్ మండల వ్యాప్తంగా గత కొన్నేళ్లుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. విద్యుత్ లైన్‌లతో పాటు డిస్కులు లైన్‌లు తరుచుగా మరమ్మతులకు గురవుతున్నాయి. రోడ్డు పక్కన ఉన్న చెట్లు విద్యుత్ స్తంభాలపై విరిగిపడటంతో సరఫరా నిలిచిపోతుంది. నిత్యం మరమ్మతుల పేరిట కరెంట్ కోతలకు జనం ఇబ్బంది పడుతున్నారు. సబ్‌స్టేషన్‌లలో ఆపరేటర్ల కొరత కారణంగా జేఎల్‌ఎంలు ఆపరేటర్‌లుగా విధులు సైతం నిర్వహించడంతో వారిపై భారం పడుతోంది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు సిబ్బంది లేమి కారణంగా విద్యుత్ మరమ్మతులకు జాప్యం జరుగుతోంది.

ఒకే 33 కేవీలైన్‌తో ఇబ్బందులు..

మండలంలోని రెండు సబ్‌స్టేషన్‌లకు ఒకే 33 కేవీ విద్యుత్ లైన్ ద్వారా మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుంది. 33 కేవీ విద్యుత్ సరఫరా చేసే లైన్‌లో ఏదైనా లోపం తలెత్తితే మండల వ్యాప్తంగా విద్యుత్ నిలిచిపోతుంది. ఏమైనా మరమ్మత్తులకు గురైతే వేరే లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేసే విధంగా మరోలైన్ ఏర్పాటు చేస్తే ఇబ్బంది తప్పుతుంది. మండలంలో మొత్తం 26 గ్రామ పంచాయతీలు ఉండగా.. ఆయా గ్రామాల్లో 300 ట్రాన్స్‌ఫార్మర్‌లు, 6860 గృహ వాణిజ్య కనెక్షన్‌లు, 1500 వ్యవసాయ కనెక్షన్‌లు ఉన్నాయి. వీటికి సరిపడే విధంగా మరోలైన్ ఏర్పాటు చేసి విద్యుత్ మరమ్మతులకు గురైన సమయంలో విద్యుత్ సరఫరా చేసే అవకాశం ఉంది.

పునరుద్ధరణలో జాప్యం..

సరిపడా సిబ్బంది లేక విద్యుత్ సరఫరా నిలిచిపోతే మరమ్మతులు చేయడంలో ఆలస్యమవుతుంది. పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంలో ఉంటున్నాయి. వర్షం కారణంగా విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు విరిగి పడడంతో రాత్రి వరకు విద్యుత్ లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. గత నెల 24న మండలంలోని అంతర్గాం సమీపంలో గాలివానకు విద్యుత్ తీగలపై చెట్టు విరిగిపడటంతో మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మధ్యాహ్నం సమయంలో విరిగిపడిన చెట్టును తొలగించి మరమ్మతులు చేసేందుకు రాత్రి వరకు సమయం పట్టింది. నాలుగు రోజుల క్రితం అందాపూర్ సమీపంలో 33 కేవీ విద్యుత్ స్తంభం విరిగిపడటంతో అర్లి(టి), నిపాని సబ్‌స్టేషన్‌తో పాటు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరంతరం విద్యుత్ అందిస్తాం

మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా విద్యుత్ సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించి విద్యుత్‌ను పునరుద్ధరిస్తాం. రోడ్డు తీగలకు అనుకొని ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాం. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– శ్రావణ్ కుమార్, ఏఈ, భీంపూర్

మోదీతోనే దేశంలో సుపరిపాలన

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌టౌన్: ప్రధాని నరేంద్రమోదీతోనే దేశంలో సుపరిపాలన సాధ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పట్టణంలోని రాంనగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పార్టీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజార్టీతో గెలిపించి ప్రధాని మోదీకి బహుమతి ఇవ్వాలని కోరారు. అంతకు ముందు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు లాలా మున్నా, నాయకులు మయూర్ చంద్ర, భీంసేన్ రెడ్డి, రఘుపతి, ముకుందరావు, అశోక్ రెడ్డి, స్వామి రెడ్డి, సతీష్, గోపి, ధోని జ్యోతి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

‘గోడం నగేశ్‌ను గెలిపించాలి’



పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

నేరడిగొండ: బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల నాయకులు కోరారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. అంతకు ముందు నారాయణ్‌పూర్ గొలిగూడ శివాలయంతో పాటు హనుమాన్ ఆలయం వద్ద పూజలు చేశారు. అనంతరం నారాయణ్‌పూర్, గొలిగూడ, ధర్మ్‌నగర్ గ్రామాల్లోని ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్, మాజీ సర్పంచ్ పరశురాం, ఎంపీటీసీ కృష్ణ, రాఘవులు, కేవల్ సింగ్, లక్ష్మణ్, శ్రీను, ఉమేష్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బేల: ఆదిలాబాద్ పార్లమెంటు బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్ కోరారు. సోమవారం మండలంలోని సదల్‌పూర్ బైరందేవ్, మహాదేవ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వం నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాత్రే మురళీధర్, బోనిగిరివార్ గణేష్, రామెల్లి మోరేశ్వర్, జీవన్‌రెడ్డి, బర్కాడే రాము, పోత్రాజ్ నవీన్ పాల్గొన్నారు.

బీజేపీకి మరోసారి అవకాశం ఇవ్వండి

ఇచ్చోడ: దేశ రక్షణ కోసం మరోసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నమ్మవద్దన్నారు. బీజేపీతోనే దేశ రక్షణకు భరోసా ఉంటుందన్నారు. గోడం నగేశ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బాబారావు, మాధవ్ అమ్టే గుమ్మడి భీం రెడ్డి, కొల్లూరి చంద్రశేఖర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గోలి సునీల్, సోషల్ మీడియా కన్వీనర్ జాదవ్ రాము పాల్గొన్నారు.

శోభాయాత్ర విజయవంతం చేయండి



మాట్లాడుతున్న మహేందర్

ఎదులాపురం: శ్రీరామ నవమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని నిర్వహించే శోభాయాత్రను విజయవంతం చేయాలని శ్రీరామనవమి ఉత్సవ సమితి అధ్యక్షుడు రాళ్లబండి మహేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్‌మీడియా ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. రామనవమి సందర్భంగా ఈనెల 17న జిల్లా కేంద్రంలోని శ్రీరాముని ప్రతిమతో శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గోపాలకృష్ణ మఠం నుంచి సాయంత్రం 5 గంటలకు శోభాయాత్ర ప్రారంభమౌతుందన్నారు. రామ భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమితి సభ్యులు సాయి, సూర్యకిరణ్, శివ, గోపి, మల్లికార్జున్, కిరణ్, అజయ్, కార్తీక్, శ్రీను, అవినాశ్, కౌశిక్, జగత్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

నార్నూర్: పీఆర్టీయూ మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆడే సూరుసింగ్ తెలిపారు. మండల గౌరవ అధ్యక్షుడిగా పవార్ అనిత, మండల అధ్యక్షుడిగా రాథోడ్ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కోరేంగ లక్ష్మణ్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడిగా జాదవ్ దిగంబర్, మహిళా అధ్యక్షురాలుగా హీరాబాయి, మండల కార్యదర్శిగా రాథోడ్ ప్రమోద్, తదితరులను ఎన్నుకున్నారు.

విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కమిటీల ఎన్నిక

నేరడిగొండ: బోథ్ పట్టణ కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కమిటీని సోమవారం దుర్గ కమిటీ వద్ద విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి పాలిక్ రమేశ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విశ్వహిందూ పరిషత్ కమిటీ అధ్యక్షుడిగా గాండ్ల లాలన్ కుమార్, కార్యదర్శిగా సింగం అంకిత్, సత్సంగ్ ప్రముఖ్ రావు సుకుమార్, ఉపాధ్యక్షుడిగా సోమన్‌పల్లి రిషిత్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే భజరంగ్ దళ్ పట్టణ సంయోజక్‌గా బిల్టింగ్ సిద్ధార్థ (సిద్ధు), అకడ ప్రముఖ్‌గా మందుల లింగన్న, విద్యార్థి ప్రముఖ్‌గా బోళ్ళ రాహుల్, సత్సంగ్ ప్రముఖ్‌గా కందుల రాహుల్, సహా సంయోజక్‌గా మధుకార్ సిద్ధు, గోరక్షక్ ప్రముఖ్‌గా కలెరి శేఖర్‌లను ఎన్నుకున్నారు.

శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ ఎన్నిక..

ఈనెల 17న నిర్వహించే శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా శ్రీరామ నవమి ఉత్సవ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా పాలిక్ రమేశ్, ఉపాధ్యక్షుడిగా గంగజ నిఖిల్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా కట్ట భూమేష్, కోశాధికారిగా కున రాము, ప్రచార కమిటీ, సమాచార సంప్రదింపుల కన్వీనర్‌గా మాసం అనిల్ కుమార్‌లను ఎన్నుకున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

నేరడిగొండ: బోథ్ మండలం సాకేర, పార్డి గ్రామాలకు చెందిన సేవాలాల్ ఉత్సవ సమితి సభ్యులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో శాలువాతో సత్కరించారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మోహన్ మహరాజ్, జాదవ్ బ్రహ్మ మహరాజ్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

ఇచ్చోడ: అగ్ని ప్రమాదాల నుంచి ప్రజలను రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రత్యేక కృషి చేస్తుందని అగ్నిమాపక శాఖ అధికారి రామారావు అన్నారు. జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో సిరిచెల్మ చౌరస్తాలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. 1944 ఏప్రిల్ 14న ముంబై నగరంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 66 మంది అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. వారి స్మారకార్థం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సయ్యద్ జావిద్ అలీ, అమీర్, విజయ్, చిన్నబాపు, రాజేందర్ పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



మాట్లాడుతున్న గిరిజన సంఘాల నాయకులు

తలమడుగు: ఆదివాసీ గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆదివాసీ మహిళా సంఘాలసభ్యులు, తుడుందెబ్బ నాయకులు హెచ్చరించారు. సోమవారం మండలంలోని ఝరిపున గూడ గ్రామంలో మాట్లాడారు. కొంత మంది మద్యం వ్యాపారులు రాజకీయ నాయకులు అండదండలతో అమాయక ఆదివాసీలు నివసించే గిరిజన గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మద్యం, కల్తీకల్లును, విక్రయించి గిరిజనుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గిరిజన గ్రామాల్లో మద్యం విక్రయాలు జరగకుండా చూడాలని కోరారు. లేనిపక్షంలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కుమ్ర జ్ఞానేశ్వర్, సిడం మంజుల, కుమ్ర అమ్మబాయి, కుమ్ర, సావిత్రిబాయి గెడం కల్పన, కుమ్ర కౌసల్య, కినాక రంజన, కుమ్రా ప్రేమలాబాయి, కోవా మారుబాయి, కుమ్రా అనసూయ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో విఫలం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గతంలోనూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను పలుమార్లు ఆ పార్టీ నాయకులు అవమానించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రాత్ మనోహర్, గంభీర్ ఠాక్రే, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్, విపిన్, దేవన్న, తన్వీర్, దత్తు మధుకర్, ప్రతాప్ పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజ్‌వీర్

నేరడిగొండ: మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీవో రాజ్‌వీర్ అన్నారు. సోమవారం మండలంలోని కొరిటికల్(బి) గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రోజురోజుకూ ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నర్సరీలో పెంచుతున్న మొక్కలకు సక్రమంగా నీటిని అందించాలని సూచించారు. ఎండ తీవ్రత నుంచి మొక్కలను కాపాడేందుకు గ్రీన్‌మ్యాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

నర్సరీ మొక్కలను కాపాడాలి

ఇచ్చోడ: నర్సరీలో పెంచుతున్న మొక్కలను కాపాడాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. సోమవారం ఆయన కేశవపట్నంలో నర్సరీని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. వేసవిలో ప్రతీరోజు మొక్కలను నీరు అందించాలన్నారు. రెండు నెలల పాటు మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం ఉన్న చోట మొక్కల సంరక్షణ కోసం గ్రీన్ మ్యాట్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ గూటికి బీజేపీ నాయకులు

నేరడిగొండ: నేరడిగొండ మండల బీజేపీ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరారు. సోమవారం హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు, పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. మండల మాజీ అధ్యక్షుడు పోసయ్య హీరాసింగ్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం శంకర్, గంధం నవీన్, సోలంకి ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రారంభమైన జొన్న కొనుగోళ్లు



రైతుకు స్వీట్ తినిపిస్తున్న అధికారులు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

జైనథ్: మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో జొన్నల కొనుగోళ్లను జిల్లా సహకార అధికారి మోహన్ ప్రారంభించారు. సోమవారం మార్కెట్ సిబ్బంది, సొసైటీ సిబ్బందితో కలిసి మార్కెట్ యార్డులో కాంటాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జొన్నలు తీసుకువచ్చిన రైతును శాలువాతో సన్మానించారు. క్వింటాళ్‌కు రూ. 3180 చెల్లించి జొన్నలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి మధుకర్, సొసైటీ కార్యదర్శి గంగన్న, రైతులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: జొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి రాజేశ్వర్, వ్యవసాయాధికారి రాథోడ్ గణేష్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో పీఏసీఎస్, మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే పంటను అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో ధరంసింగ్, ఏఈవో పీరా, సిబ్బంది తుమ్మల సునీల్, లక్ష్మణ్, సురేశ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో సోమవారం జొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కార్యదర్శి రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు క్వింటాల్‌కి మద్దతు ధర రూ 3,180తో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు పట్టాపాసు పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్ సమర్పించాలని కోరారు. సహకార సంఘం సీఈవో రాథోడ్ ఈశ్వర్, రైతులు పాల్గొన్నారు.

తాంసి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు పంటను విక్రయించాలని తాంసి సొసైటీ సీఈవో కేశవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సీఈవో అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు యోగి రాజ్, వెంకటేశ్, శివప్రసాద్, సొసైటీ కార్యదర్శులు గణేష్, సుధాకర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: బోథ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయ మార్కెట్లో జొన్న కొనుగోళ్లను ప్రారంభించారు. ఏఎంసీ కార్యదర్శి ఎస్.మనోహర్ మాట్లాడుతూ రైతులు జొన్న పంటను ఆరబెట్టి శుభ్రపర్చిన అనంతరం మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. క్వింటాలుకు మద్దతు ధర రూ.3180 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏవో వెండి విశ్వమిత్ర, ఏఈవోలు సంతోష్, వాజిద్, సొసైటీ కార్యదర్శులు గోలి స్వామి, నాగభూషణం, ప్రవీణ్, మార్కెట్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళకు ఎంపీ టికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే



ఓటు అభ్యర్థిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి

కైలాస్‌నగర్: స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆదిలాబాద్ పార్లమెంటు స్థానంలో తొలిసారి ఆదివాసీ మహిళకు టికెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే ఆ పార్టీ సీనియర్ నాయకులు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 30లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ.. కరపత్రాలు పంపిణీ చేశారు. పార్లమెంట ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కొండూరు రవి, సోనీయా, ముఖిమ్, రహీం, తదితరులు పాల్గొన్నారు.